సాక్షి పల్నాడు

ఆదివారం । 7 । ఏప్రిల్ । 2024

I



దుర్గామాత ప్రధాన కలశస్థాపన

ఫిరంగిపురం: విజయదుర్గా ఆలయ వార్షికోత్సవంలో శనివారం వేదపండితులు దుర్గామాత ప్రధాన కలశస్థాపన పూజలు చేశారు. తీర్థప్రసాదాలు అందజేశారు.



శనిత్రయోదశి పూజలు

మాచర్ల: పట్టణంలోని ఇష్టకామేశ్వర వీరభద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో ఉన్న శనేశ్వర దేవాలయంలో శనివారం శనిత్రయోదశి పూజలు నిర్వహించారు.

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (ఆది)	సహరి (సోమ)
నరసరావుపేట	6.29	4.43
గుంటూరు	6.27	4.41
బాపట్ల	6.27	4.41

న్యూస్‌రీల్

కాళీయమర్దనంలో నృసింహస్వామి



మంగళగిరి: నగరంలో వేంచేసి ఉన్న లక్ష్మీనృసింహస్వామి వారు ఆస్థాన అలంకారోత్సవాలలో భాగంగా శనివారం రాత్రి కాళీయమర్దనం అలంకారంలో దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించగా ఉత్సవాన్ని ఆలయ ఈఓ ఏ రామకోటిరెడ్డి పర్యవేక్షించారు.

పని ప్రదేశంలో కూలీలకు వసతులు

ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజేష్



చినగంజాం: ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశంలో తప్పనిసరిగా వసతులు కల్పించాలని ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్ రాజేష్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన మండలంలోని పల్లెపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతాలను సందర్శించి పరిశీలించారు. ఇందులో భాగంగా ఆయన కమ్యూనిటీ పాండ్స్, వరదకట్ట పనులను తనిఖీ చేశారు. పని ప్రాంతంలో హాజరు పట్టిక, ఎన్ఎంఎంఎస్ యాప్‌లో హాజరును పరిశీలించారు. ప్రతి ఉపాధి కూలీకి రూ.300 వేతనం పడే విధంగా పని చేయాలని ఆయన కూలీలకు సూచించారు. పని ప్రదేశంలో కూలీలకు అధికారులు తప్పనిసరిగా వసతులు కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో యూబీ వరప్రసాద్, ఏపీఓ గోలి లక్ష్మీదేవి, ఈసీ సురేష్, పంచాయతీ కార్యదర్శి నాగేంద్రం, సిబ్బంది హాజరయ్యారు.

నేడు తాళ్లపాక అన్నమాచార్య ఆరాధన ఉత్సవాలు



తెనాలిటౌన్: తాళ్లపాక అన్నమాచార్య వారి ఆరాధన ఉత్సవాలు ఆదివారం రామకృష్ణ కవి కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు వెంకటేశ్వర అన్నమాచార్య సంకీర్తన సేవ కన్వీనర్ కొండపి శ్రీనివాసరావు తెలిపారు. ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను శనివారం విడుదల చేశారు. కళాక్షేత్రంలో ఆదివారం సాయంత్రం 4 నుంచి రాత్రి 9 గంటల వరకు అన్నమయ్య సంకీర్తనలు గానం చేస్తారని తెలిపారు. పట్టణానికి చెందిన సంకీర్తన బృందాలు, సంకీర్తన గురువులచే కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ కొండపి శ్రీనివాసరావు, సభ్యులు అందె బాలచంద్రమౌళి, సూర్యనారాయణమూర్తి, పాల్గొన్నారు.

ఎండలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

బాపట్ల డీఎంహెచ్ఓ డాక్టర్ విజయమ్మ



బాపట్ల: ఎండలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని బాపట్ల జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ పేర్కొన్నారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ఎస్.విజయమ్మ శనివారం మాట్లాడారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఉదయం 11 నుంచి మూడు గంటల వరకు అత్యవసరమైతేనే బయటకు రావాలని సూచించారు. ఒకవేళ అత్యవసర పరిస్థితులు బయటికి రావాల్సి వచ్చినట్లయితే తప్పనిసరిగా తలకు టోపీ, గొడుగు గాని ఉపయోగించాలని సూచించారు. చెవులకు వేడి గాలు తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వేసవికాలంలో ఎక్కువగా మంచినీళ్లు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం, గ్లూకోజ్ వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని సూచించారు.

సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 511.50 అడుగుల వద్ద ఉంది. ఎడమకాలువకు 4,613, ఎస్ఎల్‌బీసీకి 1,350 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయ నీటిమట్టం 810.00 అడుగుల వద్ద ఉంది.

మాట తప్పని మడమ తిప్పని లీడర్ జగన్

- పల్నాడు అభివృద్ధికి తోడ్పాటునిచ్చిన ముఖ్యమంత్రి
- ఎన్నికల హామీలను వంద శాతం నెరవేర్చిన ఘనత ఆయనదే
- ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలి
- తెలుగుదేశం పార్టీ మాటలు నమ్మవద్దు
- రాజ్యసభ సభ్యులు అయోధ్యరామిరెడ్డి



మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పక్కన ఎమ్మెల్యే కాసు తదితరులు

గురజాల: ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన వ్యక్తి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన వంద శాతం పూర్తి చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. పల్నాడు ప్రాంతాన్ని జిల్లా కేంద్రంగా మార్చి పల్నాడు ప్రాంతం అభివృద్ధికి దోహదపడ్డారన్నారు. కష్టకాలంలో కూడా ప్రతి హామీని నెరవేర్చి అందరి మన్ననలు పొందిన వ్యక్తి అన్నారు. కోవిడ్ సమయంలో అండగా ఉండి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందేలా చూశారన్నారు. చివరి భూములకు సైతం నీరు అందించేలా చర్యలు చేపడతామన్నారు. ఒక ప్రణాళికాబద్ధంగా పాలన అందిస్తూ ప్రతి హామీని నెరవేర్చుతామన్నారు. గురజాల మాజీ శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు గతంలో ఎన్నడూ మేనిఫెస్టోను ప్రవేశపెట్టలేదని కానీ నేడు మాత్రం మేనిఫెస్టోను ప్రవేశపెట్టారన్నారు. కానీ 60 నెలలకు ఒక గ్యాస్ సిలెండర్ ఉచితంగా ఇస్తామని అనడం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబునాయుడు కుటిల రాజకీయాలకు వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. చంద్రబాబునాయుడు చేయలేని పని జగన్ చేయడంపై అక్కసు ఏర్పడిందన్నారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి రెండు పూటలా తాగునీరు అందించేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. నవరత్నాల ద్వారా వేల కోట్ల రూపాయలు నిధులు సేకరించి ప్రతి ఒక్క గడపకు సంక్షేమం అందే విధంగా చేశారన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఫలాలు అందాయన్నారు. సంక్షేమం-అభివృద్ధి రెండు సమపాళ్లలో ప్రజలకు అందించామన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ టీజీవీ కృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ), మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ, పట్టణ కన్వీనర్ కె అన్నారావు, జెడ్పీటీసీ సభ్యుడు ఆరికట్ల శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కె చిన్నకోటేశ్వరరావు, దాచేపల్లి-గురజాల మార్కెట్ యార్డు చైర్మన్ కె అంద్రెయ్య, సీనియర్ నాయకుడు కొమ్మినేని బుజ్జి, వేముల చలమయ్య, కావూరి అంజిబాబు తదితరులున్నారు.



దాచేపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాసు, వేదికపై ఎంపీ అయోధ్యరామిరెడ్డి

సిద్ధం సభను జయప్రదం చేయండి

గురజాల: ఈనెల 10వ తేదీన పిడుగురాళ్లలో జరిగే మేమంతా సిద్ధం సభను జయప్రదం చేయాలని రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ టీజీవీ కృష్ణారెడ్డిలు కోరారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ పల్నాడు చరిత్రలో ఎన్నడూ కనివినీ ఎరుగని రీతిలో సభకు ప్రజలు హాజరై చరిత్ర సృష్టించాలన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ప్రతి కార్యకర్త విధిగా ప్రచారంలో పాల్గొని రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయంలో కీలకభూమిక వహించాలన్నారు. ఈనెల 8వ తేదీన బస్సు యాత్ర వినుకొండకు చేరుతుందన్నారు. 10వ తేదీన పిడుగురాళ్లలో బస్సు యాత్ర సభ నిర్వహించడం జరుగుతుందని అన్ని గ్రామాల నుంచి ప్రజలు తరలిరావాలన్నారు. కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ షేక్ పీర్ అహ్మద్, పట్టణ కార్యదర్శి కర్రా గిరిబాబు, వేలమూరి సైదారెడ్డి, మహిళా నాయకురాలు మహంకాళీ యశోదదుర్గా, బీసీ విభాగం నాయకుడు చల్లా కాశీబాబు, కావూరి అంజిబాబు, షేక్ సుభాని, యెనుముల సైదారెడ్డి, ఇందుకూరి సుబ్బారెడ్డి తదితరులున్నారు.

మేమంతా సిద్ధం బస్సుయాత్రను విజయవంతం చేయాలి

ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

వినుకొండ(నూజెండ్ల): ఈనెల 8వ తేదీన వినుకొండలో జరిగే మేమంతా సిద్ధం బస్సుయాత్రను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కోరారు. పట్టణంలోని బొల్లా కన్వెన్షన్ హాల్‌లో ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమీక్షలో ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తలపెట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర నూజెండ్ల మండలం చింతలచెరువు, ఐనవోలు మీదుగా వినుకొండకు చేరుకుంటుందని, నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి వేలాది మంది కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బస్సు యాత్రతోపాటు ఈ నెల 9వ తేదీన ఉగాది ఉత్సవాలను కూడా శావల్యాపురం మండలం గంటవారిపాలెం సమీపంలో నిర్వహిస్తుండటం విశేషమని, రెండు రోజుల పాటు నియోజకవర్గంలో పర్యటన కారణంగా ప్రజలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రికి ప్రజలు బ్రహ్మరథం పట్టాలని, అడుగడుగునా అపూర్వ స్వాగతం పలకాలని కోరారు. కార్యక్రమంలో ఐదు మండలాల కన్వీనర్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

'మేమంతా సిద్ధం' సభకు తరలిరండి

దాచేపల్లి: వ్యక్తిగత స్వార్థం కోసం పార్టీ మారిన వ్యక్తుల గురించి ఆలోచించవద్దని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలే మన విజయానికి నాంది పలుకుతాయని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. స్థానిక సీపీఐ కళ్యాణ మండపంలో పార్టీ ముఖ్యనేతల సమావేశం శనివారం నిర్వహించారు. ఈనెల 10వ తేదీన పిడుగురాళ్ల సమీపంలోని అయ్యప్పనగర్ వద్ద సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొనే మేమంతా సిద్ధం బహిరంగ సభ విజయవంతంపై పార్టీ రీజనల్ కోఆర్డినేటర్, ఎంపీ ఆళ్ల అయోధ్యరామిరెడ్డితో కలసి ఎమ్మెల్యే కాసు నేతలతో చర్చించారు. ప్రతి ఇంటి నుంచి మేమంతా సిద్ధం సభకు ప్రజలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంపీ అయోధ్యరామిరెడ్డి మాట్లాడుతూ..సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరాయని, ఎంపీ, ఏ అసెంబ్లీ స్థానాలు వైఎస్సార్‌సీపీ కైవసం చేసుకుంటుందని చెప్పారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ టీజీవీ కృష్ణారెడ్డి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కొప్పుల సాంబయ్య, పట్టణ మాజీ కన్వీనర్ మునగా పున్నారావు, పార్టీ పట్టణ, మండల కన్వీనర్లు షేక్ సుభానీ, కోట కృష్ణ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు కందుల జాను, తండా అబ్దుల్‌సత్తార్, మాజీ సర్పంచ్‌లు మందపాటి రమేష్‌రెడ్డి, బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు బత్తుల లింగారెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ జాకీర్ హుస్సేన్, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు వంగా పద్మావతి పాల్గొన్నారు.

మూగజీవాలకు వడదెబ్బ ముప్పు

- అప్రమత్తంగా లేకుంటే పాడి రైతులకు అధిక నష్టం
- పశువుల కదలికల మేరకు ఆరోగ్య పరిస్థితి గుర్తించాలి
- కొద్దిపాటి జాగ్రత్తలతో పశువులకు రక్షణ



మేత కోసం వెళుతున్న ఆవుల మంద(ఫైల్)

నరసరావుపేటఈస్ట్: వేసవిలో ఎండలు మండిపోతున్నాయి. ఈ ఏడాది వేసవి ఉష్ణోగ్రతలు మరింతగా పెరిగే అవకాశమున్నట్టు వాతావరణశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇప్పటికే పల్నాడు జిల్లాను ఎల్లో జోన్‌గా ప్రకటిస్తూ ఏపీ విపత్తుల నివారణ సంస్థ ప్రకటించింది. ఉక్కపోత, వడగాలులతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఎండ తీవ్రత నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు నానాపాట్లు పడుతున్న నేపథ్యంలో మూగ జీవాల పరిస్థితి వర్ణనాతీతం. పాడిరైతులు ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా నష్టపోవాల్సి వస్తుందని పశువైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్న సమయంలో పశువులను బయటకు వదలితే వడదెబ్బ సోకే ప్రమాదముంది. వడదెబ్బ తగిలిన పశువులు మృత్యువాత పడే ప్రమాదం ఉంది. పాడిరైతులు, గొర్రెలు, మేకలు, ఇతర మూగజీవాల పెంపకందారులు వేసవి కాలంలో తగిన జాగ్రత్తలు తీసుకొని తమ జీవాలను వడదెబ్బకు గురికాకుండా కాపాడుకోవాలని పశువైద్యులు గ్రామాలలో పర్యటిస్తూ సూచనలు, సలహాలు అందిస్తున్నారు. పల్నాడు జిల్లాలో గేదెలు, ఆవులు వంటి పెద్ద పశువులు దాదాపు 5,35,118, మేకలు, గొర్రెలు వంటి చిన్న జీవాలు దాదాపు 6,26,715 ఉన్నాయి.

పశువులలో వడదెబ్బ లక్షణాలివే..

వడదెబ్బ తగిలిన పశువుల శరీర ఉష్ణోగ్రత 103 డిగ్రీల కంటే ఎక్కువగా ఉంటుంది. చర్మం సున్నితత్వం కోల్పోయి గట్టిపడుతుంది. నోటి వెంట సొంగ కారుతుంది. నీడ కోసం చెట్టు కిందకి చేరి కూలబడతాయి. శ్వాస పీల్చటం కష్టమవుతుంది. వడదెబ్బ ప్రభావంతో పాల దిగుబడి తగ్గిపోతుంది. దూడల్లో వ్యాధి నిరోధక శక్తి తగ్గటంతో పాటు అతిసార వ్యాధి వ్యాపించే ప్రమాదం ఉంది. నాటుజాతి పశువుల కంటే సంకర జాతి గేదెలు, ఆవులు త్వరగా వడదెబ్బకు గురవుతాయి.

నివారణ చర్యలు....

ఎండ తీవ్రత అధికంగా ఉన్నప్పుడు పశువులను బయటకు వదలకూడదు. ఉదయం, సాయంత్రం మాత్రమే పశువులను బయటకు వదలాలి. మధ్యాహ్నం 12గంటల నుంచి సాయంత్రం 3గంటల వరకు గేదెలకు ఆహారం అందివ్వకూడదు. ప్రతి రోజూ మధ్యాహ్న సమయంలో రెండు మూడు మార్లు చల్లటి నీటితో కడగాలి. రేకుల షెడ్డు ఉన్నట్టయితే షెడ్లపై గడ్డిని కప్పి పగటిపూట తరచూ నీటిని చల్లాలి. వడగాల్పుల ప్రభావం పడకుండా షెడ్డు చుట్టూరా పరదాలను ఏర్పాటు చేయాలి. వడదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే పశువైద్యులను సంప్రదించి వైద్యసేవలు అందించాలి.

కదలికను బట్టి అంచనా వేయాలి



వేసవిలో పాడిరైతులు అప్రమత్తంగా ఉండాలి. వడదెబ్బకు గురైందన్న అనుమానం వస్తే వెంటనే పశువును చల్లని గాలి వీచే ప్రాంతానికి మార్చాలి. శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి చేరుకునే వరకు చల్లని నీటితో కడగాలి. పశు వైద్య సిబ్బందిని సంప్రదించి వారు అందించే సూచనలు పాటించాలి. పచ్చగడ్డి కొరత ఉండటంతో దాణా వినియోగించినట్లయితే పాల దిగుబడి స్థిరంగా ఉంటుంది.

–డాక్టర్ ఎం.వెంకటేశ్వర్లు,
సహాయ సంచాలకులు, పశు సంవర్థకశాఖ

వడియరాజుల ద్రోహి చంద్రబాబు

- వైఎస్సార్ సీపీ రాజకీయంగా అత్యంత ప్రాధాన్యం
- రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు
- సత్తెనపల్లిలో వడియరాజుల నియోజకవర్గస్థాయి ఆత్మీయ సమావేశం



మాట్లాడుతున్న మంత్రి రాంబాబు, పక్కన ఎమ్మెల్సీ ఏసురత్నం, నిమ్మకాయల, దేవళ్ల రేవతి తదితరులు

సత్తెనపల్లి: పుట్టపర్తి సీటు ఇస్తానని నమ్మబలికి డీఎస్పీ వేణుగోపాలరావును ప్రలోభపెట్టి సీటు ఇవ్వకుండా మోసం చేశాడని, వడియరాజుల ద్రోహిగా చంద్రబాబు నిలిచిపోయాడని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. సత్తెనపల్లిలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో శనివారం రాత్రి నిర్వహించిన వడియరాజుల(వడ్డెర్ల) నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమావేశానికి నియోజకవర్గ అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. మంత్రి రాంబాబు మాట్లాడుతూ వడియరాజుల సామాజిక వర్గ నాయకులకు రాజకీయంగా అత్యధిక ప్రాధాన్యత కల్పించింది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమేనన్నారు. వడియరాజులను చట్టసభలకు తీసుకువెళ్లే అవకాశం గత ప్రభుత్వాలు కల్పించలేదన్నారు. చంద్రగిరి ఏసురత్నంకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చి గుర్తింపు ఇచ్చారన్నారు. ఇంతటి మేలు చేసిన జగనన్నకు మీరంతా అండగా నిలవాలని కోరారు. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ రాష్ట్రంలో వడియరాజులను గౌరవించిన వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ మాట్లాడుతూ కుల దురహంకారంతో, కుట్రల అజెండాతో ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమైనా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల పోరాటానికి సిద్ధమయ్యారన్నారు. వడియరాజుల కార్పొరేషన్ చైర్‌పర్సన్ దేవళ్ల రేవతి, శ్రీశైలం బోర్డు డైరెక్టర్ తన్నీరు ధర్మరాజు, పుట్టపర్తికి చెందిన వేణుగోపాలరావు, న్యాయవాది చెంబేటి శివరామకృష్ణలు మాట్లాడారు. పల్నాడు జిల్లా వడియరాజుల వెల్ఫేర్ డైరెక్టర్ కొమెర వీరాంజనేయులు, నాయకులు వేముల వరప్రసాదరావు, కొమెర శివశంకర్, చల్లా శ్రీను, బండారు వాసు, వెంకటపతి, బత్తుల రామాంజి, ఓర్సు బ్రహ్మయ్య, తిరుపతి సురేష్ పాల్గొన్నారు.

మొక్కు తీర్చుకుని వస్తూ మృత్యు తీరాలకు...

- ఉంగుటూరు వద్ద ట్రాక్టర్ బోల్తా
- ఇద్దరు మృతి



మృతి చెందిన త్రివేణి ,సామ్రాజ్యం

అమరావతి/పెదకూరపాడు: ఎటువంటి ఆటంకం లేకుండా వివాహం జరగాలని వేంకటేశ్వరస్వామికి మొక్కుకున్నారు.. అనుకున్న విధంగా పెళ్లి ప్రశాంతంగా జరిగింది..ముందుగా అనుకున్న విధంగా మొక్కు చెల్లించేందుకు బయలుదేరారు. మొక్కు చెల్లించుకుని సంతోషంగా ఇంటికి బయలుదేరారు. ఇంతలో మృత్యువు వారిని వెంటాడింది. మండల పరిధిలోని ఉంగుటూరు వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతిచెందారు. పోలీసులు అందించిన సమాచారం ప్రకా రం.. పెదకూరపాడు మండలం కంభంపాడుకు చెందిన కొజ్జా ఆంజనేయులు, సామ్రాజ్యం దంపతులు. వీరికి కుమారుడు సత్యనారాయణ, కుమార్తె జ్యోతి ఉన్నారు. జ్యోతిని ఇదే గ్రామానికి చెందిన తోకల వెంకటేశ్వరరావుకు ఇచ్చి పెళ్లి చేశారు. వీరికి కుమార్తె త్రివేణి ఉంది. ఆంజనేయులు సోదరుని కుమారుడు బాలకృష్ణకు త్రివేణిని ఇచ్చిన నెల రోజుల కిందట వివాహం చేశారు. వివాహ సమయంలో మొక్కు చెల్లించుకునేందుకు శనివారం గ్రామ రైతు రాళ్లపల్లి సాంబశివరావు ట్రాక్టర్‌లో ఆంజనేయులు కుటుంబసభ్యులు, మైకు యజమాని జోజిబాబు అనంత వరం బయలుదేరారు. సాంబశివరావు వీరిని ఆలయం సమీపంలో దించి క్రోసూరులో జరిగే చంద్రబాబు ప్రజాగళం సభకు వెళ్లాడు. అక్కడ పూజలు చేసి మొక్కుబడులు తీర్చుకున్న అనంతరం మధ్యాహ్నం తమ స్వగ్రామమైన కంభంపాడు బయలుదేరారు. ట్రాక్టర్ డ్రైవర్ లేకపోవడంతో బాలకృష్ణ డ్రైవింగ్ చేస్తున్నాడు. మండల పరిధిలోని 14వ మైలు సెంటరు నుంచి ఉంగుటూరు వైపు వెళతున్న క్రమంలో ట్రాక్టరు అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ట్రక్కులో ఉన్న కొజ్జా సామ్రాజ్యం(55), త్రివేణి (19)లు సంఘటన స్థలంలోనే మృతిచెందారు. ఆంజనేయులు, ఆయన కుమారుడు సత్యనారాయణ లకు రెండు కాళ్లు నుజ్జు, నుజ్జు అయ్యాయి. వీరికి ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. మిగిలిన వారికి స్వల్ప గాయాలుకాగా 14వ మైలులోని ప్రైవేటు వైద్యశాలలో ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. ప్రమాదంలో మృతిచెందిన వారి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం స్థానిక హెల్త్‌సెంటర్‌కు తరలించారు.

ప్రమాదస్థలికి చేరుకున్న ఎమ్మెల్యే శంకరరావు

ఉంగుటూరు వద్ద ప్రమాదం జరిగిన సమాచారం అందుకున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు హుటాహుటిన ప్రమాదస్థలికి చేరుకున్నారు. గాయపడ్డ వారిని వెంటనే అమరావతి ఆస్పత్రికి తరలించి సకాలంలో వైద్యం అందేలా ఏర్పాట్లు చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులకు సూచించారు. మృతుల కుటుంబాలను పరామర్శించారు. వైఎస్సార్ సీపీ యువజన నాయకుడు నంబూరు కళ్యాణచక్రవర్తి క్షతగాత్రులకు అండగా నిలిచారు.

వైఎస్సార్ సీపీలో చేరికలు



పార్టీలో చేరిన వారితో ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

కారెంపూడి: కారెంపూడి పట్టణానికి చెందిన 25 కుటుంబాలు టీడీపీని వీడి శనివారం వైఎస్సార్ సీపీలో చేరారు. వారంతా స్వచ్ఛందంగా మాచర్ల తరలివెళ్లి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి (పీఆర్కే)ని కలసి పార్టీలో చేరారు. వారందరికి ప్రభుత్వ విప్ పీఆర్కే పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ముస్లిం, గౌడ, కుమ్మరి, యాదవ, వడ్డెర సామాజిక వర్గాలకు చెందిన 25 కుటుంబాలు పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికి సముచిత స్థానం కల్పిస్తామని, వారికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ పీఆర్కే భరోసా కల్పించారు. పార్టీలో చేరిన కొద్ది కాలంలోనే పార్టీలోకి పలువురిని చేర్పిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న బొంకూరి నాగేశ్వరరావును ప్రభుత్వ విప్ పీఆర్కే అభినందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ షేక్ షఫీ, మండల పార్టీ నాయకులు బొమ్మిన అల్లయ్య, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, కొమెర పిచ్చియ్య, మాజీ ఎంపీపీ జక్కా సాంబయ్య, బొంకూరి నాగేశ్వరరావు, వేముల లింగయ్య, గుండెబోయిన శివ తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జిల్లాలో 304మంది వలంటీర్లు రాజీనామా

నరసరావుపేట: జిల్లాలో 304మంది వలంటీర్లు స్వచ్ఛందంగా విధులు నుంచి తొలిగారని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ తెలిపారు. శనివారం రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, పోలీస్ సూపరింటెండెట్లు, పోలీస్ కమిషనర్లతో ముఖేష్‌కుమార్ మీనా నిర్వహించిన మీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టర్ జిల్లా ఎస్పీ బిందుమాధవ్, జేసీ ఏ.శ్యాంప్రసాదుతో కలిసి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు, ఫామ్స్ పెండింగ్ విషయాలపై కూలంకుషంగా వివరించారు.



క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై దాడి



వైఎస్సార్ సీపీ కార్యకర్తలను అడ్డుకుంటున్న టీడీపీ కార్యకర్తలు

సత్తెనపల్లి: చంద్రబాబు రాక కోసం పట్టణంలో వేచి ఉన్న టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై దాడులకు దిగారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో వడియరాజుల నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశంకు హాజరయ్యేందుకు సత్తెనపల్లి మండలం రెంటపాళ్లకు చెందిన వడియరాజులు శనివారం ద్విచక్ర వాహనాలపై వస్తుండగా టీడీపీ కార్యకర్తలు పట్టణంలో అడ్డుకొని జెండాలు లాక్కొని దాడి చేశారు. ఈ దాడిలో వైఎస్సార్ సీపీకి చెందిన వడియరాజులు బత్తుల గోపి, బత్తుల ఎల్లయ్యకు గాయాలయ్యాయి.

జీవనాధారమే ప్రాణం తీసింది

వేటకు వెళ్లి మత్స్యకారుడి మృతి



విజయపురిసౌత్: మాచర్ల మండలం అనుపు కృష్ణా జలాశయంలో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మత్స్యకారుడు మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే విజయపురిసౌత్ లోని డౌన్ మార్కెట్‌కు చెందిన బొందు తాతారావు (50) ఈ నెల 4న అనుపు వద్ద కృష్ణా నదిలో చేపల వేట చేస్తుండగా ప్రమాద వశాత్తు వలలో చిక్కుకొని నదిలో మునిగిపోయాడు. మృతుడి కుటుంబ సభ్యులు గాలించగా తాతారావు శనివారం ఉదయం అనుపు వద్ద కృష్ణా జలాశయంలో శవమై తేలియాడుతూ కనిపించాడు. సమాచారం అందుకున్న విజయపురిసౌత్ ఎస్ఐ వెంకట కొండారెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీశారు. మృతదేహానికి అనుపు వద్ద పోస్ట్‌మార్టం నిర్వహించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సామాజిక న్యాయం వైఎస్సార్ సీపీతోనే

ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాసు

పిడుగురాళ్ల: రాష్ట్రంలో సామాజిక న్యాయం వైఎస్సార్ సీపీతోనే సాధ్యమైందని గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని జానపాడు రోడ్డులో శుభమస్తు పంక్షన్ హాల్‌లో పార్టీ ప్రజాప్రతినిధులతో, నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి పట్టణ కన్వీనర్ చింతా వెంకట రామారావు అధ్యక్షత వహించారు. మహేష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన రెక్కల కష్టంతో పార్టీకి పునాదులు వేశారని, వైఎస్సార్ సీపీ బలమైన పార్టీ అని తెలియజేశారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి పేద ప్రజల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు అందించారని, కార్పొరేట్ హాస్పిటల్‌లో పేదలకు ఉచితంగా వైద్యం అందించారని, ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్ది నాణ్యమైన విద్య ప్రతి పేద విద్యార్థికి అందించారని తెలిపారు. సంక్షేమ పథకాలను అందించి ప్రజలను సోమరిపోతులను చేశారని టీడీపీ నాయకులు అనటం ప్రజలపట్ల వారికి ఉన్న అక్కసు వెల్లడైందన్నారు.

10న మేమంతా సిద్ధం సభ

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నిర్వహిస్తున్న మేమంతా సిద్ధం బస్సు యాత్ర కార్యక్రమం ఈ నెల 10వ తేదీ గురజాల నియోజకవర్గంలోని పిడుగురాళ్ల పట్టణ సమీపంలో అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సరావుపేట పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు రేపాల శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, మండల కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి, మాచవరం కన్వీనర్ చౌదరి సింగరయ్య, నాయకులు ముడేల వెంకటేశ్వరరెడ్డి, అల్లు పిచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ చింతపల్లి నన్నె, పిడుగురాళ్ల వైఎస్ ఎంపీపీ సాతులూరి బాబు, ఎస్సీ సెల్ కన్వీనర్ కాలే మాణిక్యరావు, మండల మైనార్టీ కన్వీనర్ మోర్జంపాడు ఖాశీం, కత్తెరపు రామ్‌గోపాల్‌రెడ్డి, కోతారు నరసింహారావు, జూలకంటి శ్రీనివాసరావుతోపాటు మున్సిపల్ కౌన్సిలర్లు, వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భక్తజనసంద్రం దేవరంపాడు

గోవింద నామస్మరణతో మారుమోగిన ఆలయం



దేవరంపాడు కొండకు పోటెత్తిన భక్తులు

రాజుపాలెం: పల్నాడు తిరుపతిగా పేరుగాంచిన నేతి వెంకన్న స్వామి మూడవ శనివారం తిరుణాళ్లకు దేవరంపాడు కొండకు భక్తులు పోటెత్తారు. సమీప ప్రాంతాల నుంచే గాక, సుదూర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు దేవరంపాడు కొండకు విచ్చేసి స్వామి వారిని దర్శనం చేసుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు స్వామివారికి పొంగళ్లు చేసి, నెయ్యి, బెల్లం, పప్పు వగైరాలు సమర్పించారు. పశు సంపదను కాపాడాలని స్వామివారికి నెయ్యిని సమర్పించి మొక్కుకున్నారు. మంత్రి అంబటి రాంబాబు తిరుణాళ్లలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. ఆయన వెంట గుంటూరు మార్కెట్ యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, ఆలయ కమిటీ చైర్మన్ శ్యామకూరి శ్రీనివాసరావు, మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ దొంతిరెడ్డి సునీత శ్రీనివాసరెడ్డి, ఈవో గుర్రం శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ పత్తిపాటి దీనమ్మ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

క్షుణ్ణంగా వాహనాల తనిఖీ చేపట్టండి

- ఎస్పీ బిందు మాధవ్
- హైవే చెక్‌పోస్టులో తనిఖీ



చెక్‌పోస్టు వద్ద సిబ్బందికి సూచనలు చేస్తున్న ఎస్పీ

నరసరావుపేట: ఎన్నికలను పురస్కరించుకుని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి పోలీసు చెక్‌పోస్టుల వద్ద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఎస్పీ జి.బిందుమాధవ్ ఆదేశించారు. శనివారం సాయంత్రం రొంపిచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నవరప్పాడు గ్రామం వద్ద కాసు బ్రహ్మానందరెడ్డి ఎక్స్‌ప్రెస్ హైవేపై ఉన్న జిల్లా పోలీస్ చెక్ పోస్టును ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లాలోకి ఎటువంటి అక్రమ మద్యం, పరిమితికి మించిన నగదు రవాణ కార్యకలాపాలు జరుగకుండా నివారించేందుకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. వాహన తనిఖీల సమయంలో ఏవైనా వాహనాలు, వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే మీపై అధికారులకు తెలియచేసి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ చెక్‌పోస్టు వద్ద అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారీగా నిరంతరం విధులు నిర్వహిస్తూ తనిఖీలు చేపడతారని, ప్రజలు వారికి సహకరించాలని ఎస్పీ సూచించారు.

పేద కుటుంబానికి పెద్ద దిక్కు జగనన్న

- మళ్లీ మనమంతా ఏకమై ముఖ్యమంత్రిగా గెలిపించుకుందాం
- ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టండి
- ప్రభుత్వ విప్ పీఆర్కే



నెహ్రూనగర్‌లో మహిళలతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ పీఆర్కే

మాచర్ల: అర్హులైన ప్రతి పేద కుటుంబానికి మేలు చేసి వారి జీవితాల్ని మార్చాలని తపనపడిన ఏకైక వ్యక్తి మన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం మాచర్ల పట్టణంలోని నెహ్రూ నగర్‌లో ఫైర్ స్టేషన్ బజారులో పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారాన్ని సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి మహిళలు, కుటుంబ సభ్యులను కలుసుకొని ఆప్యాయంగా మాట్లాడి సీఎం జగన్ చేసిన మేలు మరచిపోవద్దని చెబుతూ ప్రచారాన్ని చేశారు. మీ కోసం అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాలు రూ. 2.70 లక్షల కోట్లు నేరుగా ఖాతాలలో వేసి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మీ గుండెల్లో నిలిచారన్నారు. సీఎం జగన్‌ను ఏదో విధంగా ఓడించాలని ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని, దీనిని తిప్పికొట్టే బాధ్యత ప్రతి పేద కుటుంబం పై ఉందన్నారు. మీరే సీఎం జగన్‌కు నమ్మకం మీరే ఆయనకు, నాకు అండగా ఉండాలన్నారు. మరిన్ని సంక్షేమ పథకాలు పొందాలంటే పేద వర్గాల ఆశాజ్యోతైన జగన్‌ను సీఎం భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. మహిళలు హారతులిచ్చి వార్డులోకి ఆహ్వానించారు. ప్రతి కుటుంబానికి న్యాయం చేసిన సీఎం జగన్ అవసరం ఈ రాష్ట్రానికి ఎంతో అవసరమన్నారు. ఇలాంటి మంచి పథకాలు రావాలంటే మళ్లీ జగన్‌కు జేజేలు పలకాలన్నారు. నెహ్రూనగర్ ప్రాంతం ఫైర్ స్టేషన్, పలు బజారులలో 370ల ఇళ్లకు తిరుగుతూ ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరంగా చేశారు.

ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండా రెడ్డి, మాచర్ల మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస శర్మ, వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, మాజీ చైర్మన్‌లు బోయ రఘు రామిరెడ్డి, అబ్దుల్ జలీల్, బత్తుల ఏడుకొండలు, కామనబోయిన కోటయ్య, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యరబోతుల శ్రీనివాసరావు, ఆయా వార్డు కౌన్సిలర్లు గట్ల కోటిరెడ్డి, నాగూర్‌వలి, ఎంఆర్ఎఫ్ రామాంజనేయ రెడ్డి, రామిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ కరిముల్లా, కో ఆప్షన్ మెంబర్ అల్లి జీవన్, ఎం.శ్రీనివాస రావు, పార్టీ అధ్యక్షుడు పోలా శ్రీనివాసరావు, నాయకులు హైట్ వీరారెడ్డి, ఆర్.రఘురామి రెడ్డి, చిల్లంచర్ల సత్యనారాయణ, పార్టీ మహిళా అధ్యక్షురాలు ఆదిరాల నాగమణి, కార్పొరేషన్ డైరెక్టర్ బూదాల మరియమ్మ, పిన్నెల్లి హనిమిరెడ్డి, నల్ల వెంకటరెడ్డి, పార్టీ నాయకులు మంజుల మల్లిఖార్జున రావు, పిన్నబోయిన శివయ్య, బొంగురు, కొండా బ్రహ్మారెడ్డి, రామిరెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కొత్త మాసు పాండురంగారావు, అంగార్‌బాషా, కౌన్సిలర్లు షేక్ కరిముల్లా, సుభాని, మస్తాన్, అనంత రావమ్మ, పోలగాని శంకర్, చందూగౌడ్, ఎం.శ్రీనివాసరావు, నాయకులు గద్దం జయపాల్‌రెడ్డి, వేల్పుల గురవయ్య, మద్దికుంట లక్ష్మయ్య, శ్రీనివాసరావు, లింగారెడ్డితో పాటు వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

మాతా, శిశు మరణాలు నివారించండి

- డాక్టర్లు అప్రమత్తంగా ఉండాలి
- డీఎంహెచ్‌వో డాక్టర్ రవి



సమీక్ష చేస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ రవి

నరసరావుపేట: జిల్లాలోని ఎక్కడా మాతా, శిశు మరణాలు జరగకుండా డాక్టర్లు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రవి పేర్కొన్నారు. శనివారం తన కార్యాలయంలో మరణాలపై అధికారులతో సమీక్ష చేశారు. గురజాల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఒక మాతృమరణం, కరాలపాడు పీహెచ్‌సీ, ముప్పాళ్ళ పీహెచ్‌సీ, వడ్డవల్లి కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలలో చోటుచేసుకున్న శిశుమరణాలపై సమావేశంలో చర్చించారు. ఈ మరణాలను సంభవించడానికి గల కారణాలను సంబంధిత హాస్పటల్ డాక్టర్లు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారులు, కాన్పులు నిర్వహించిన ప్రైవేటు వైద్యశాల నుంచి హాజరైన గైనకాలజిస్ట్, అనస్తీష్టు, చిన్నపిల్లల వైద్యులను విచారించి మరణాలకు దారితీసిన కారణాలను అడిగి తెలుసుకున్నారు. గర్భస్థ శిశువు కదలికల పరీక్షలు అన్నింటినీ తెలుసుకునేందుకు ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా చేసే అల్ట్రా సోనోగ్రఫీ, 'టిఫ' పరీక్షలను చేయించుకునే విధంగా వారిని ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వ వైద్యశాలల జిల్లా పర్యవేక్షణాధికారి డాక్టర్ బీవీ రంగారావు, ఇమ్యూనైజేషన్ జిల్లా అధికారి డాక్టర్ బి.గీతాంజలి, ఏరియా వైద్యశాల సూపరిండెంట్, గైనకాలజిస్టు డాక్టర్ మంత్రునాయక్, డాక్టర్ లక్ష్మణరావు, బి.సురేఖ, సీడీపీవో అనురాధ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

పది మూల్యాంకనం పరిశీలన

నరసరావుపేట ఈస్ట్: ప్రకాష్‌నగర్‌లోని సెయింటాన్స్ పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షల మూల్యాంకన కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల పరిపాలనాధికారి డి.దేవానందరెడ్డి శనివారం సందర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన కేంద్రాలలో మూల్యాంకనం శరవేగంగా కొనసాగుతున్నదనీ, త్వరలోనే ఫలితాలు ప్రకటించేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటేశ్వర్లు, డిప్యూటీ డీఈఓ కె.వేణుగోపాలరావు, జిల్లా ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ కె.ఎం.ఏ.హుస్సేన్ ఉన్నారు.

ఎన్నికల్లో విజయానికి సహకరించరూ..

మాజీ మంత్రి కాసు కృష్ణారెడ్డిని కలిసి కోరిన పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులు

నరసరావుపేట: వచ్చే ఎన్నికల్లో తమ విజయానికి సహకరించాలని పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులు డాక్టర్ అనిల్‌కుమార్‌యాదవ్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాజీ మంత్రి కాసు వెంకటకృష్ణారెడ్డిని కోరారు. శనివారం కాసు గృహంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితిని ఆయనకు వివరించారు. మా విజయానికి మీ ఆశీర్వాదాలు కావాలని కోరారు. దీనికి స్పందించిన కాసు తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు.



కృష్ణారెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న అనిల్‌కుమార్, డాక్టర్ గోపిరెడ్డి

సాక్షి సండే క్లాసిఫైడ్స్

AUTOMOBILES

DRIVING SCHOOL

■ గాంధి డ్రైవింగ్ స్కూల్ నందు అనుభవం గల ఇన్‌స్ట్రక్టర్స్‌చే స్త్రీ/పు॥ లకు కార్‌డ్రైవింగ్, ఫ్రీలతో టూ వీలర్ నేర్పించబడును. 5/1 బ్రాడీపేట, గుంటూరు ✆ 9297309612, 9347807270

EDUCATION

■ 10th, ఇంటర్(ఒకేసం॥లో), డిగ్రీ(1-3సం॥లో) BA, BCom, BSc, MA, MCom, MBA, MSc (All Groups) పాస్ గ్యారంటీ శిక్షణ, సంప్ర॥ శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్, 2/11 బ్రాడీపేట, Gnt ✆ 8008145999

■ అడ్మిషన్స్ FAST TRACK: (ఇంటర్/ డిగ్రీ/ డిప్లొమా/ బీటెక్ ఫెయిల్) ఇండియా/UK/ USA/ యూరప్‌లో MS/MBA/MBBS/LLB/PG/ PHD/ ఫార్మసీ/నర్సింగ్ చేసే అవకాశం. 7993080835

ADMISSIONS

■ M.S.M ఇంటర్‌మీడియట్ జూనియర్ కాలేజ్ అమరావతిరోడ్డు గోరంట్ల, గుంటూరు ల్యాబ్ టెక్నీషియన్, నర్సింగ్, అగ్రికల్చర్, వెటర్నరీ కోర్సులకు అడ్మిషన్స్ జరుగుతుంది. హాస్టల్ కలదు. 7386706839

REAL ESTATE

■ ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు అమ్మాలన్నా, కొనాలన్నా, కాంట్రాక్ట్ పద్ధతిన ఇళ్ళు కట్టించి ఇవ్వబడును. స్కందమాత ఎంటర్‌ప్రైజెస్, అడవితక్కెళ్ళపాడు రోడ్డు నల్లపాడు పోలీస్‌స్టేషన్ ఎదురు, గుంటూరు. ప్రొ॥ కె.సోమశేఖరరావు. 9885043899

■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా, మంగళగిరిలో ఏదైనా ప్లాట్స్ ఆ/కొ జనచైతన్య ప్లాట్స్ మా ప్రత్యేకత. 7382396677

■ గుంటూరు దూరంలో కొండవీడు AP Tourism ప్రాంతం నందు గజం 3999. EMI కలదు. Spot Registration స్విమ్మింగ్‌పూల్, 100'గజాలలో మోడల్ హౌస్. కావలసినవారు ✆ 8985666894, 7093328674

■ మార్కాపురం – హైదరాబాద్ హైవేకి దగ్గర్లో నవ్య సాయి ప్రాజెక్ట్ 22 సెంట్లు (1065 గ॥) 100 ఎర్ర చందనం మొక్కలతో కేవలం గ॥ 750/- లకే. వెంటనే సంప్ర॥ ✆ 9676350822

■ గుంటూరు, SVN కాలనీకి ఆనుకొని ఉన్న తారక రామానగర్ 8వ లైను మెయిన్‌రోడ్‌లో పాయింట్ హోమ్స్ అపార్ట్‌మెంట్ నందు 3000 Sft. గల ఇండిపెండెంట్ ఫ్లాట్స్ అమ్మబడును. 9246968855

FLAT FOR SALE

■ FLATS FOR SALE: Bhavan's Iconic - RTC Colony 5th Lane, Near Kanna School, RTC Bus Stand, Guntur. 2BHK Flat 29,90,000/- Ph: 9154422222

■ పిడుగురాళ్ళ కళ్యం టౌన్‌షిప్‌లో 504 చ॥గ॥ దిక్కర్గంలో దక్షిణ, పడమర కార్నర్ Plot ఒకటి మరియు ఇదే టౌన్‌షిప్‌లో 220 చ॥గ॥ తూర్పు ఫేసింగ్ Plot ఒకటి మరియు 1450 చ॥అ॥ 2 BHK Flat ఒకటి అమ్మకానికి కలవు. ఆసక్తిగల నిజమైన కొనుగోలు దారులు వెంటనే సంప్రదించండి. ✆ 9492708632

■ తెనాలి గాంధీనగర్ నందులపేటలోని వెంకటేశ్వర ప్లాజ 1వ ఫ్లోర్ (75-0 Sft) పూర్తి వాస్తుతో అన్ని సౌకర్యాలు గల ఫ్లాట్ అమ్మబడును. 7671818835, 9298359470

HOUSE FOR SALE

■ M.G. ఇన్నర్ రింగ్ రోడ్డులో రూ. 60 లక్షలకే ఇండివిడ్యువల్ ఇల్లులు A.T. అగ్రహారంలో ఇండ్లు అమ్మకానికి కలవు. ఫోన్ : 79836 58338, 80192 30702

■ గుంటూరు సిటీ అమరావతి రోడ్ 4వ ట్రీస్ వ్యాలీ సమీపంలో 215 చ॥గ॥ స్థలం కూడిన్ లో G+1 ఇండిపెండెంట్ హౌస్ 2500 sft నుండి చ॥అ॥ 6800/- గ్రౌండ్ వాటర్, మున్సిపల్ లైట్, బ్యాంక్‌లోన్. ఫోన్ 9849510021

LAND FOR SALE

■ బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్ వెనుక బైపాస్‌కి దగ్గరలో 52 సెంట్ల స్థలం ఒకే Bit అమ్మబడును. సంప్ర॥ ఆర్.సి.రెడ్డి. 9885234290, 7842666538

OLD BUILDINGS

■ పాతబిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకులషెడ్లు, పగలగొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 9703290782, 9700442419

PLOT FOR SALE

■ అమరావతిరోడ్డు ID హాస్పిటల్ ఎదురు రోడ్డు బాలాజీనగర్ 7వ లైను "30" వెడల్పు "53" లోతు దక్షిణము ఫేసింగ్ 176 గజములు గల 3 ముక్కలు అమ్మబడును. 9705483244, 8374408440

■ గుంటూరు ఇన్నర్‌రింగ్ రోడ్ వై.యస్.ఆర్. సర్కిల్ నుండి రెడ్డిపాలెం రోడ్ మధ్యలో 99.2 వెడల్పు 81 లోతు గల 893 గజాల స్థలం అమ్మబడును. గజం రూ.18500 లేక డెవలప్‌మెంట్‌కి ఇవ్వబడును. ఫోన్స్. 8520017450, 7989273258

■ నాగార్జున యూనివర్సిటీ ప్రక్కన మెయిన్ రోడ్డు నుండి 3rd బిట్ 550 చ॥గ॥ ఓపెన్ సైట్ అమ్మకానికి కలదు. ఫోన్ : 90142 95575, 70983 99999

TOLET

■ పట్టాభిపురం మెయిన్‌రోడ్ కాంచన టవర్స్ ఫ్లాట్ నెం -13, SFT 900, ఆఫీసుకు గాని, హాస్పిటల్స్‌కుగాని, స్కాన్ పాయింట్స్‌కు అద్దెకుఇవ్వబడును. సంప్ర॥ ✆ 8309307379

■ గుజ్జనగుండ్ల కరెంట్ ఆఫీస్ ఎదురు మయూరి నందనం, 3bhk, 1st ఫ్లోర్, వాస్తు, సోలార్, సెమీ ఫర్నిష్డ్ అన్ని వసతులతో అద్దెకు కలదు. 9354289136

LEASE

■ ఏటుకూరు – ప్రత్తిపాడురోడ్‌లో శాలిని దెవలప్స్ వెంచర్ ముందు మెయిన్‌రోడ్ ప్రక్కన 2 ఎకరాల స్థలం సర్వీస్‌కి లీజుకు కలదు. నీటి సౌకర్యం కలదు. 8886320128, 9441044729

TOLET COMMERCIAL

■ తెనాలి, నెహ్రూ రోడ్, డా॥ కోటి నాగయ్య హాస్పిటల్ దగ్గర కాంప్లెక్స్‌లో షాపులు, గోడౌన్స్ ఆఫీసులకు అద్దెకు కలవు ✆ 9490724125, 9491673141

SERVICES

■ మైత్రిలేడీస్‌హాస్టల్(స్టూడెంట్స్&వర్కింగ్ ఉమెన్) &స్నేహిత మహిళా వృద్ధాశ్రమం 50 +వృద్ధ మహిళలకు ఏసీ&నాన్ఏసీ రూమ్స్, వైద్య సదుపాయం, అన్ని వసతులతో కలవు. 4/19 బ్రాడీపేట, గుంటూరు. 8977501983, 7780224983

BUSINESS OFFER

■ ద్వారకాఎంటర్‌ప్రైజెస్‌పేపర్ ప్లేట్ & LED బిజినెస్ పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం ఉచిత ముడిపదార్థాలు 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. 9310515624, 8800496710

BOREWELLS

■ విజయ బోర్‌వెల్స్4-1/2, 6-1/2,7"&8" అంగుళం బోర్లు & ఫ్లషింగ్ సరసమైన ధరలకు వేయబడును. సంప్ర॥ హరిహరమహల్ ఎదురుగా LVT క్లబ్ ప్రక్కన, GNT. 9866222717, 9848183887

HEALTH CARE

ఆయుర్వేదం

■ లివర్ సిరోసిస్, లివర్ సమస్యలు సెక్స్ సమస్యలకు ఉపశమనం లేహ్యం కలదు. మోకాళ్ళ నొప్పులకు మా వద్ద ఆయుర్వేద మందులు కలవు. సం: 9908108417

MARRIAGE SERVICES

■ క్రైస్తవ, హిందూ, మాలల వివాహ పరిచయ వేదిక 13-04-2024, శనివారం ఉ. 10 గం నుండి మ. 2 గం. వరకు, సెయింట్ మాథ్యూస్ లూథరన్ చర్చి (వెస్ట్ పారిష్) హిందూ కాలేజ్ వెనుక, గుంటూరు. ✆ 94405 45049

MACHINERY FOR SALE

■ RAYMOND 5 Roller & 3 Roller Mill Good Condition for sale, Sri Devi Minerals 9790798855/ 8667519845.

WATER PROOFING

■ బాత్రూమ్స్, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్స్, సంప్స్ ఎటువంటి బిల్డింగ్ లీకేజైనా అత్యాధునిక పద్ధతుల ద్వారా వెంటనే నివారించబడును. సంప్ర. ✆ 95817 33666, 99859 03050, 91822 01348

చెదల నివారణ

■ చెదపురుగులు, బొద్దింకల నివారణ 5సం॥ గ్యారంటీ AN ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్ పట్నంబజార్, గుంటూరు. 8978672824, 9848131213

WANTED

■ ప్రముఖ దంత వైద్యశాలలో పనిచేయుటకు లేడీ అసిస్టెంట్ కావలెను. Qul:10th–ఇంటర్, మంచిజీతం.సంప్ర॥ A.T.అగ్రహారం,8వలైను, మెయిన్‌రోడ్,Opp.వాటర్‌ట్యాంక్ ✆ 9550213163

■ వరలక్ష్మి హౌసింగ్ ప్రై.లిమిటెడ్ నందు పనిచేయుటకు 5సం॥ల అనుభవం గల Sr Accountant, సివిల్ ఇంజనీర్ (B.Tech), రిసెప్షనిస్ట్ కావలెను. అడ్రస్: ఇన్నర్‌రింగ్ రోడ్‌లోని చిల్లీస్ రెస్టారెంట్ వెనుక, ఆర్‌టిఓ ఆఫీస్‌రోడ్, గుంటూరు. ✆ 7649929999

■ గుంటూరులోని ప్రముఖ కంపెనీ నందు పనిచేయుటకు B.Com/ M.Com చదివి అనుభవం కలిగిన అకౌంటెంట్స్–3 కావలెను. ✆ 9666618459

■ గుంటూరు కృష్ణమహల్ థియేటర్ ఎదురుగా గల శుభం రెసిడెన్సీ లాడ్జి నందు క్లీనింగ్ కొరకు జెంట్స్ – లేడీస్ కావలెను. జీతం: 8000/- లోకల్‌వారు మాత్రమే. 7794946666

■ ప్రముఖ సోప్స్ కంపెనీలో స్టాకు డెలివరీ చేయుటకు ఆటోడ్రైవర్సుకు ఇంగ్లీష్ చదవడం వచ్చి ఉండాలి జీతం:15k-,T:8am-8pm, శ్రీనగర్ 7/3, ఐదో చెట్టు దగ్గర,GNT. 9966648486, 9010960678

■ ప్రముఖ MNCకంపెనీలోASOగా వర్క్ చేయుటకు డిగ్రీ అర్హత కలిగిన గృహిణులు, రిటైర్డ్ ఉద్యోగులు & స్టూడెంట్స్ గా 10th క్లాస్ పాస్ అయిన అభ్యర్థులు కావలెను. జీతము+ అలవెన్స్+ కమీషన్ 9848647051, 9059150774

■ సేల్స్‌మెన్స్ కావలెను. ప్రముఖ ఖాత్ షోరూమ్ గుంటూరులో శారీస్ విభాగం నందు పని చేయుటకు అనుభవం కలిగిన స్థానికులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. 9849414145

■ ప్రియమైన మార్కెటింగ్ మిత్రులారా! గుంటూరులో నూతనంగా ప్రారంభించిన శ్రీస్వర్ణధామ్ ప్రాపర్టీస్&ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఎర్రచందనం పామ్ లాండ్స్ (పొదిలి దగ్గర కూచిపూడిలో) మార్కెటింగ్ చేయుటకు ఆసక్తి గలవారు సంప్రదించండి. మంచి కమీషన్ అనేరకాల ఇన్సెంటివ్స్ కలవు. 8367587799

■ Wanted well experienced teachers for all the subjects from KG to X including PET, IIT non-teaching staff ✆ 6305028254

■ బిజినెస్ మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. డిగ్రీ,తెలుగు,ఇంగ్లీష్ భాషలపై నైపుణ్యం, 3సం॥ల మార్కెటింగ్ రంగంలో అనుభవం, రెజ్యూములను hoavtjobs@gmail.comకు పంపగలరు.

■ MMSPU, మంగళగిరి నందు ప్రాజెక్ట్ మేనేజర్ & అకౌంటెంట్ (MEA) కావలెను. HIV/ AIDS పై అవగాహన ఉండాలి. సంప్ర: maruthimahila society3155@gmail.com Cont: 9573939766

■ వేమూరు(మం) బలకాడిపర్రు(గ్రా)లోని వల్లూరు పిపర్స్ & వల్లూరు పేపర్స్-II అగ్రాప్లాంట్స్ నందు పనిచేయుటకు ఫీల్డ్‌వాయిస్ & సూపర్‌వైజర్స్ కావలెను. వ.18 సం॥ ఆపైన, ఇంటర్వ్యూతేది:10-4-24 సంప్ర: 9493110775

■ ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు రిటైర్డ్ ఉద్యోగులు LIC ఏజెంట్, వాలంటీర్లు, అంగన్‌వాడీలు, డ్వాక్రా యానిమేటర్స్‌కు ప్రాధాన్యత ఇవ్వబడును. 2/3 బ్రాడీపేట. 9676123463

■ సీనియర్ అకౌంటెంట్ ట్యాలి తెలిసి కంప్యూటర్ నాలెడ్జ్ అనుభవం గల అకౌంటెంట్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర: 8886320128, 9441044729

■ ప్రముఖ సంస్థలో పనిచేయుటకు పేరేచర్ల నల్లపాడు గుంటూరు, ఫుల్లడిగుంట, చినపలకలూరు అర్జంటుగా సెక్యూరిటీగార్డులు కావలెను. 12 గం॥ డ్యూటీ, మంచిజీతం. సంప్ర: 7386743664

■ వెంచర్ లేఅవుట్‌లో డెవలప్‌మెంట్ చేయుటకు రోడ్లు, డ్రైనేజ్ అనుభవం గల సివిల్ ఇంజనీర్, అసిస్టెంట్ కావలెను. గిరిధారి బిల్డర్స్, సాయివిల్లా అపార్ట్‌మెంట్, SBI ప్రక్కన, చుట్టుగుంట, గుంటూరు. సంప్ర: 9345666955

■ ప్రముఖ విద్యాసంస్థలో పని చేయుటకు టీచర్స్, రిసెప్షనిస్ట్, P.R.O's కావలెను. మంచిజీతం. సంప్ర: 9848179508

■ కిమూరి హాస్పిటల్‌లో పనిచేయుటకు ICU, NICU, WARDS వార్డు నందు అనుభవం గల B.Sc, GNM, ANM, Nursing Staff (F) సెక్యూరిటీ గార్డ్స్ (F) కావలెను. ✆ 9505523388, 9962462441

■ గుంటూరు మ్యారేజ్ బ్యూరో ఆఫీస్ నందు పనిచేయుటకు మహిళా టెలికాలర్స్ కావలెను. జీతం: 12k నుండి 15k, అర్హత: ఇంటర్ ఆపైన, డేటాఎంట్రీ వచ్చి ఉండాలి. సంప్ర: సెల్: 9393763666

■ స్కూల్ మరియు కాలేజ్ నందు పని చేయుటకు అనుభవం గల టీచర్స్, ఆఫీస్ స్టాఫ్, PRO 4 no's కావలెను. అనుభవం బట్టి జీతం ఇవ్వబడును. 7386706839, 7780494333

■ గుంటూరు, బోయపాలెం, మార్టూరు సమీపంలోగల స్పిన్నింగ్ మిల్స్‌లో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ఉచిత వసతి, సబ్సిడీ భోజనం కలదు. 9848091341, 9966701329

■ We are looking (ANM or GNM) senior nursing staff male & female with 2 or 3 years Pediatric or ICU expe. pharmacist (b.phar.) freshers only. 6301115271

■ GGఫైనాన్షియల్ సర్వీసెస్ నందు లోన్స్ చేయుటకు టెలికాలర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, రియల్ఎస్టేట్ ఏజెంట్లు మరియు LIC ఏజెంట్లు F/T, P/T పని చేయుటకు 6300801289, 9700242299

■ గుంటూరు IJM దగ్గరలో లేడీ టైలరింగ్ షాపులో Experience Tailors, Masters, Latest Designors కావలెను. గుడ్ శాలరీ. 9440472229

■ Viswasanthi English Medium High School Bhattiprolu, Bapatla (Dt). Wanted Teachers (Tr/ Exp) for Higher Classes English, Maths, Physical Science, Salary: 15-20,000/-, IIT Faculty Maths, Physics Chemistry, Salary: 25-30,000/- Fluency in English Must. Quarters will be Provided for Non Locals Confirm your Visit on ✆ 9490847464, 9505653322, mail your resume to vsemschool@gmail.com

■ Female telecallers in educational service full & fart time house wife also qualification degree/ B.Tech, salary 9000 to 12000. contact: 8801416385, 7075212233

■ అన్‌లోడర్స్ కావలెను. 8 గం॥ డ్యూటీ Age: 25-45 years only men's ఆధార్‌కార్డ్ బ్యాంక్ పాస్‌బుక్ కావలెను. మంచిజీతం+ ESIC+ PF కలవు. ✆ 91000 28528

■ గుంటూరు, పట్టాభిపురంలోని ట్రాన్స్ మీడియా ఫైబర్ నెట్ నందు పనిచేయుటకు టెక్నీషియన్ కావలెను. అ:10th జీ:9000. సంప్ర॥ ✆ 7386600033

■ 10th, ఇంటర్, డిగ్రీ చదివిన స్త్రీలకు ఫ్రీగా ఆల్లు మ్ డిజైనింగ్ వర్క్ నేర్పించబడును. నో ఫీజ్, వర్క్ నేర్పించి జాబ్ ఇవ్వబడును. జీ:10,000/-, 4వలైను, లక్ష్మీపురం సంప్ర॥ 7093333233

■ St.Jopesh Hospitalనందు O.Tలో మరియు CCUలో పనిచేయుటకు అనుభవం గల స్టాఫ్ నర్సులు,వార్డ్‌బాయ్స్ కావలెను. Salary negotiable సంప్ర॥గుంటూరు ✆ 8686864075,8491073336

■ Wanted experienced full time Teachers for Classes III-X all Subjects & Mother Teachers for Nur - class II, PET and floor incharges. Sri Vidhya High School, NGGOS colony, Gnt. 9701022900, 9110319031

■ గుంటూరు బ్రాడీపేటలోని ప్రముఖ ఆఫీస్ నందు పనిచేయుటకు తెలుగు/ఇంగ్లీష్ టైపింగ్ వచ్చిన కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. అ:ఇంటర్-డిగ్రీ,జీ:12000 ✆ 9246485998, 9333556662

■ Boba Black Peral మిల్క్‌షేక్ షాపులో పనిచేయుటకు లేడీస్‌కావలెను. శాలరీ: 10K-15K,వయస్సు21–30సం,బృందావనగార్డెన్స్, గుంటూరు ✆ 9392165395, 9849984858

■ గుంటూరు, అప్పాపురం (కావూరు) ఏరియాలలో 8గం॥ డ్యూటీ చేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. అ॥ 10th ఆపైన, ఆకర్షణీయమైన జీతం+PF,ESI. ✆ 9292251705, 7731864414

■ బోపిడి మరియు చెందోల్‌లో పని చేయుటకు సెక్యూరిటీగార్డ్స్ కావలెను. శ్రీ రాజరాజేశ్వరి సెక్యూరిటీ సర్వీసెస్. వివరములకు సంప్రదించండి: 80082 02789, 81435 32752.

■ సెక్యూరిటీగార్డ్స్ కావలెను. తెనాలి, గుంటూరులో మగవారు మాత్రమే. వివరములకు సంప్రదించండి: 7288004486, 8988328386.

■ గుంటూరు పక్కన, ఫిరంగిపురం దగ్గర Milk డైరీకి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. శాలరీ: 15000 to 18000. PF & ESI కూడా ఉంది, రూమ్ ఫ్రీ ✆ 79894 28979, 96030 08412

■ విజయవాడలో ఇంటి వద్దనే ఉండి Male పేషెంట్‌ని చూసుకొనుటకు ICU Experienced నర్సులు (GNM, B.Sc నర్సింగ్), సీనియర్ కాంపౌండర్స్, OT టెక్నీషియన్స్ కావలెను. వ + భో + జీతం. ✆ 98850 25559, 98853 99999

■ Wanted Accountant in a Reputed spices company. Qly: Any Degree with Tally ERP 9 Exp: 2 yrs, Guntur. Cell : 98481 05745, Mail : Shanker.divyaspices@gmail.com

■ ముసలివారికి, మంచానపున్నవారికి సర్వీస్ చేయుటకు అనుభవం, నమ్మకం గల (M/F) కేర్‌టేకర్స్ ఇంటిదగ్గర వుండేలా విజయవాడకి కావలెను. భోజనం+జీతం ✆ 91608 35559, 82478 73428

■ గుంటూరు, చంద్రమౌళీనగర్‌లోని ఇంటర్నేషనల్ కొరియర్ ఆఫీసు నందు పనిచేయుటకు ప్యాకింగ్ బాయ్స్ కావలెను. వయస్సు: 35 సం॥లోపు, అనుభవం గల వారికి ప్రాధాన్యత. అర్హత: 10th / Inter. ✆ 77992 56644.

■ Sony Service requires TV Installation Engineers. Contact: 12/1, Arundelpet, Guntur. Cell: 9704 88 77 99, 92 46 22 77 22

■ Samsung Authorised Services Centre in Narasaraopet Requires Field Service Engineers-10, Candidates with ITI/ Diploma with or without Experience Person with Bike / Valid DL Must. CCO-2, Customer Suport Executives -3 Q: 12th / Degree Pass with/without Experience, in Customer durable Industry Preferred, Freshers can also apply. Sal: 7K to 20K, Based on Experince. ✆ 85559 78041, 81858 16666. Mail ID: nandanbvrm@gmail.com

■ Wanted Superwisers. Age : 40 Yrs and English Teachers Age : 45 Yrs. Work Location : India & Abroad. Contact ✆ 91210 57233

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520,89197 39694.

■ సత్యం హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు /నర్సులు కావలెను. జీతం: 18000/- నుండి 30000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ఫోన్ 8019117633 / 6302532832.

■ హైదరాబాద్, హయత్ నగర్ లోని ఒక్క లైవ్ ఫిష్ షాప్‌లో చేపల కటింగ్ చేయుటకు అనుభవం గలవారు / నేర్చుకోగలవారు & బొలెరో డ్రైవర్ cum సూపర్‌వైజర్ కావలెను. మంచి జీతం+వసతి. ఫోన్ 9885419786.

■ మా హోమ్‌లోనే ఉండి పనిచేయుటకు సూపర్‌వైజర్స్ (డిగ్రీ), వంటమనుషులు (ఆడ/మగ) కావలెను. వ : 20-50, వచ్చి కలవవలసినది, Tannayee ఓల్డేజ్ హోమ్, YSR సర్కిల్ వద్ద, ఇన్నర్ రింగ్ రోడ్, సైపుల రోడ్, విజయవాడ

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. Ph: 9160900024/ 9640400073

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4 లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ పేజీలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167541
7075167663

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారులు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.